# పరిచయం

## సాహిత్యాభిలాషి బడే సాహెబ్ గారు



తెలుగు భాషా చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు..
జంట నగరాల్లో జరిగే సాహితీ కార్యక్రమాలను ముందుండి నడిపించే ధీరోదాత్తుడు..
సాహిత్య సేవ పిపాసకుడు..
మంచితనానికి మారుపేరు..
ఆత్మీయులు..
మన కుసుమ ధర్మన్న కళాపీఠం ప్రధాన కార్యదర్శి బడేసాహెబ్ గారు వారి పుట్టిన రోజు సందర్భంగా పరిచయం ఈరోజు చేస్తున్నాము.

### ❖ కుటుంబ నేపద్యం గురించి వివరించండి

మా కుటుంబ నేపథ్యం మా అమ్మ నాన్న నేను మా తమ్ముడు. మా నాన్న పేరు బడే సాబ్, మా అమ్మ పేరు భానుబీ. మా తమ్ముడు పేరు బహదూర్.

నేను నా కుటుంబం... మా ఆవిడ పేరు గౌసియా. మాకు ఇద్దరు పిల్లలు పాప పెద్దది పాప పేరు సనాసరయు ఐదవ తరగతి చదువుతుంది. బాబు చిన్నవాడు ఒకటవ తరగతి చదువుతున్నాడు. బాబు పేరు హాఫీస్ ఇది నా కుటుంబ నేపథ్యం.

### ❖ మీ వృత్తి-ప్రవృత్తి గురించి వివరించండి

నేను ఎంఏ తెలుగు బీఈడీ. ఎల్ఎల్బి కంటిన్యూ కాలేదు. ఒక సబ్జెక్టు ఉన్నది నేను చదువుకున్న రోజుల్లో ప్రజాసంఘాలతో సంబంధం ఉండేది. ఆ సంబంధాలతో ప్రజాసేవలో కొనసాగుతూ ఉంటున్నా. కొద్దిరోజుల వరకు ప్రైవేటు ఉపాధ్యాయులుగా పనిచేశాను. రాజశేఖర్ రెడ్డి పీరియడ్లో 50వేల పోస్టులలో ఆఫ్ మార్క్ లో జాబ్ పోయింది. నేను మళ్లీ జాబు గురించి ఎగ్జామ్ రాయలేదు. నేను తెలుగు భాషా చైతన్య సమితి పెట్టి భాష కోసమే పనిచేస్తూ భాష కోసమే పరితపిస్తూ ఉంటున్న.

2023 వరకు కూడా రెండు మూడు క్లాసులు తెలుగు భాషను బోధించి వచ్చేవాడిని. ఈ రెండు సంవత్సరాల నుంచి తెలుగు ఉపాధ్యాయ వృత్తిని వదిలిపెట్టాను. మొత్తం భాష కోసమే సేవ చేసుకుంటూ భాష కోసమే ఉంటున్న నా వృత్తి ప్రవృత్తి ఒకటే అది తెలుగు భాష కోసమే పనిచేయడం.

### ❖ సాహిత్య సేవా దృక్పథం

సమాజంలో మంచి సాహిత్యము రావాలని ఎంత మంచి సాహిత్యం వస్తే సమాజం అంత ప్రశాంతంగా ఉంటుందని నాకు ఒక నమ్మకం.

పాతకాలంలో పెద్దలు సాహిత్య సేవ రచన చేసేవాళ్లు వారు చేసిన సేవకు మంచి గుర్తింపు ఇస్తూ రాజులు మెచ్చుకునేవారు. అవార్డులు రివార్డులు వచ్చేవి.

నేటి కాలంలో సాహిత్య సేవ అనేది కేవలం వ్యక్తి గుర్తింపు కోసం చేస్తున్నారు. కొంతమంది నేను ఇన్ని రచనలు చేశాను అన్ని మీటింగ్లు పెట్టాను సభలు నిర్వహించాను అని గొప్పలు చెప్పుకొంటున్నారు. నాణ్యమైన సేవలేదు దృక్పథం లేదు అందులో కొందరికి మాత్రమే అది ఉంటుంది. ఒక మంచి సాహితీ అభిలాషకునిగా కొనసాగాలనేది నా తాపత్రయం.



### ❖ సాహిత్య సంస్థల స్థాపన ఉద్దేశ్యం ఏమిటి? ఇప్పటి వరకు నిర్వహించిన సభలు ఎన్ని ఉండవచ్చు?

ఇప్పటివరకు నిర్వహించిన సభలు మాకు లెక్క లేదు. 2012 నుండి ఇప్పటివరకు నిరంతరాయంగా చేసుకుంటూనే వస్తున్నాం. ఇప్పటివరకు 18 పుస్తకాలు ముద్రించడం జరిగింది. మా మొదటి పుస్తకం ప్రముఖ సాహితీవేత్త రమణాచారి గారికి అంకితం ఇచ్చాము. అది ఉగాది కవితా సంపుటి ఇంకా ఎవరికి కూడా అంకితం ఇవ్వలేదు. చాలామంది రచయితలవి కవులవి పుస్తకావిష్కరణ సభలు చేశాము. నేను లెక్క పెట్టలేదు ఎన్ని సభలు అనేది మున్నిని మే 8 త్యాగరాయ గాన సభలో తెలుగు భాషకు పట్టాభిషేకం పేరుతో పెద్ద సాహితీ కార్యక్రమం సుమారు నాలుగు వందల మందితో భాషా సదస్సును నిర్వహించాము. కవి సమ్మేళనం కూడా నిర్వహించడం జరిగింది.

### ❖ లక్ష్యాలు ఏమిటి

నాకు సాహిత్యం పట్ల మక్కువ గల కారణాలు ఏమిటి అంటే మా తాతగారు ఇంట్లో ఎక్కువ కథలు పురాణాలు చెప్పేవాళ్ళు చిన్నగా ఉన్నప్పుడు అప్పుడు టీవీలు లేవు పేపర్లు అంతగా కూడా లేవు. మా ఇంట్లో రేడియో ఉండేది. ఫిలిప్స్ రేడియో ఆ రేడియోలో ప్రతి శుక్రవారం ఆదివారం కథలు వచ్చేవి. 9:30 నుండి 10:30వరకు మహాభారత కథలు రామాయణ కథలు బాలనాగమ్మ కథలు ఇలాంటి రేడియోలో వచ్చేవి అవి మా తాతతో పాటు నేను కూడా వినేవాడిని అది కాకుండా మా తాతగారు పంచాంగం చెప్పేవారు పురాణ కథలు అన్నీ చెప్తూ ఉంటే వినేవాన్ని. కొంచెం అట్లా సాహిత్యం పైన కొంచెం అవగాహన వచ్చింది. తర్వాత హైదరాబాద్కు వచ్చిన తర్వాత బిఏ లో స్పెషల్ తెలుగు చేసాము. ఆంధ్ర సారస్వతపరిషత్తులో చదవడం వల్ల అక్కడ ఉన్న కవులు పెద్ద పెద్ద రచయితలు మేధావులు వారి సాహిత్యం చదివి ముఖ్యంగా డాక్టర్ సి.నారాయణరెడ్డి గారు ఆయనతో మేము చదువు నేర్చుకోవడం వల్ల సాహిత్యం పైన కొంచెం బాగా అవగాహన పెరిగి సాహిత్యంలో ఏదైనా చేయాలి అని మదిలోకి వచ్చింది.మనం తెలుగు చదువుకున్నాము. తెలుగు భాష మనకు అన్నం పెడుతుంది. మనం కూడా తెలుగు భాషను కాపాడుకోవాలని ఉద్దేశంతోనే మేము ఈ సాహిత్య సంస్థ ను ఏర్పాటు చేసి భాషా కార్యక్రమాలు ఎంతో మక్కువగా చేస్తున్నాను. మేము ఆరోజుల్లో సాహితీ

సభలకు పోయి వినేవాళ్ళం. అందులో భాగంగా ధ్వానశాస్త్రి మొదలైన రచయితలతో పరిచయం వల్ల సాహిత్యం పైన మక్కువ అధికం అయ్యింది.

### ❖భవిష్యత్తు ప్రణాళిక ఏమిటి

భవిష్యత్ ప్రణాళికలు అంటె ముందు ముందు సమాజంలో ఉన్నటువంటి మంచి రచయితల చేత మంచి సాహిత్యం రావాలని మంచి సాహిత్యం మంచి సమాజాన్ని నిర్మిస్తుందని నా విశ్వాసం. కాబట్టి భవిష్యత్తులో మంచి సాహిత్యము అందరూ చదువుకునేటట్టుగా ఉండేటట్లు ముద్రించాలని, సాహిత్యం పిల్లలనుండి పెద్దల వరకు అందరూ మన తెలుగు సాహిత్యాన్ని చదవాలి, చదివి ఆచరించాలి అనేది మా తెలుగు భాష చైతన్య సమితి యొక్క ముందున్న భవిష్యత్ ప్రణాళిక.

### ❖ సాహిత్యం పట్ల మక్కువకు కారణాలు

సాహితీ సంస్థను ఏర్పాటు చేయడానికి కారణం నేను హైదరాబాదులో బొగ్గులకుంట లోని ఆంధ్రసారస్వత పరిషత్ లో చదువుకున్నాను. డిగ్రీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆంధ్ర సారస్వత పరిషత్తులో రెండు రోజులకోసారి సాహితీసభలు చేసేవాళ్ళు ఆ సభలకు పండితులైన కవులు రచయితలను చూసే భాగ్యం మాకు కలిగింది ఎప్పుడు చూసినా నారాయణరెడ్డి శివారెడ్డి వారే వేదికపైన ఉండేవాళ్ళు మనం వేదిక మీద ఉండాలంటే ఏం చేయాలనీ ప్రశ్న వేసుకున్నాను నేను మా గురువు గారిని అడిగడం జరిగింది. అప్పుడు వారు మీరు కూడా ఒక సంస్థ పెడితే మీరు కూడా అలానే వేదిక పైన ఉండొచ్చు అందరిని పిలిపించి సాహితీసేవ చేయొచ్చు కదా అన్నారు. అప్పటినుండి మేము కూడా ఒకటి పెట్టాలి స్టేజి పైన ఉండాలి పదిమందిని పిలిపించి పదిమందికి సన్మానాలు ,సత్కారాలు చేయాలి అనే ఆలోచనతో 2013లో తెలుగు భాషా చైతన్య సమితి స్థాపించి అప్పటినుండి ఇప్పటివరకు నిరంతరాయంగా సభలు సమావేశాలు మాకు తోచిన విధంగా మేము తెలుగు భాషకు సేవ చేసుకుంటూ వస్తున్నాము.కరోనా తరువాత మా సంస్థకు ఒక మంచి ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా పదవి విరమణ పొందిన డాక్టర్ రాధాకుసుమ గారు కుసుమ ధర్మన్న కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు మాకు పరిచయమయ్యారు. ఆమె పరిచయమైన తర్వాత పెద్దగా సభలు సమావేశాలు, కవి సమ్మేళనాలు ఇంకా ఎక్కువ అయిపోయినాయి. ఆమెతోపాటు, గంటా మనోహర్ రెడ్డి, అర్ధ చంద్రప్రకాశ్ రెడ్డి, రామకృష్ణ చంద్రమౌళి, సరోజిని దేవి లక్ష్య సాధన ఫౌండేషన్ తదితరులతో పరిచయమైన తర్వాత ఎక్కువ సాహితీ కార్యక్రమాలలో భాగంగా పుస్తకావిష్కరణలు, పుస్తక ముద్రణలు ఆవిష్కరణలు ఎక్కువయినాయి.

జిల్లాల్లో కూడా అనేక సాహిత్య సేవా కార్యక్రమాలు చేస్తున్నాము.

మా సంస్థతో పాటు అనేక సంస్థలతో కూడా కలిసి ముందుకు నడుస్తున్నాము.



### ❖ నేటి కవులకు మీరిచ్చే సందేశం

నేటి కవులు కొంతమంది రాస్తున్నారు కవిత్వము సాహిత్యం కానీ చాలామంది తన పేరు

కోసమే ఆరాటపడుతూ నేను బాగా రాశాను అంటూ వాళ్లకు వీళ్ళకి చెప్పకొని వాట్సప్ లో యుద్ధం చేస్తున్నారు అది సరైనది కాదు. మీరు రాసిన సాహిత్యాన్ని చదివి వేరే వాళ్ళు వేరే సభలో మీ కవిత్వాన్ని కోట్ చేసి చెప్పాలి అప్పడే మీ కవిత్వం మీ సాహిత్యానికి పేరు ఉంటుంది. కానీ నేను రాసేసాను. పుస్తకాలు ప్రచురించాను అనడం, గొప్పలు పోవడం సమంజసం కాదు. ఎప్పడో 1910లో గురజాడఅప్పారావు రాసిన దేశభక్తి గేయం దేశం అంటే మట్టికాదోయ్ దేశమంటే మనషులోయ్ అనే కవిత్వ పాదాన్ని మనం ఇప్పడు కూడా పలుకుతున్నాము అంటే ఆయన ఎంత నిబద్ధతగా రాశాడో మనకు అర్థమవుతుంది మనం ఇంత టెక్నాలజీ ఇంత సాహిత్యము ప్రజలలోకి వచ్చిన కూడా కవులు చదవకుండా రాస్తున్నారు. నిత్య విద్యార్థిగా ఒక ఉపాధ్యాయుడు ఎట్లైతే పాఠం చెబుతాడో నిత్యం కవులు రచయితలు కూడా నిత్యం చదువుతూ రాస్తూ ఉంటే ఒక మంచి కవిగా ఎదుగుతారు వారికి పేరు ప్రఖ్యాతలు వస్తాయి కాబట్టి కవులు మంచి రచనలు చేయాలి. మంచి సమాజం మన ముందు ఉండాలని కోరుతున్నాను. నేను 50 పుస్తకాలు రాసాను నాకు పేరు రాలేదు కాదు నీవు ఒక్క పుస్తకం రాయి అది చిరస్థాయిగా ఉండేటట్టు చూసుకో అదే నేను కవులకు ఇచ్చే ముఖ్యమైన సందేశం.

***

